పారదర్శకంగా సర్వే చేపట్టాలి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా అధికారి సురేంద్రమోహన్

మధిర రూరల్, నవంబర్ 9: సమగ్ర సర్వేను పారదర్శకంగా చేపట్టాలని ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం మధిర మండలంలో పర్యటించిన ఆయన సిరిపురం గ్రామంలో జరుగుతున్న సమగ్ర సర్వేను పరిశీలించి ఎన్యూమరేటర్లకు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలకు సహకరించాలని కోరారు. అనంతరం మధిర తహసీల్దార్ కార్యాలయంలో వరి కొనుగోలు కేంద్రాలు, మైనింగ్ అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారికి స్వాగతం పలికిన తహసీల్దార్

మధిర, నవంబర్ 9: జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్‌ను మధిర తహసీల్దార్ రాచబండి రాంబాబు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సీసీఐ కొనుగోలు కేంద్రాలు, సామాజిక సమగ్ర సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్యూమరేటర్లకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ వందశాతం సర్వే పూర్తయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యం

యలమంచలి రాజేంద్రప్రసాద్

మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్, నరేందర్

ఖమ్మం, నవంబర్ 9 : గ్రామ పంచాయితీలు, మండల, జిల్లా పరిషత్‌లకు ప్రభుత్వాలు ఇవ్వాల్సిన నిధులు, విధులు, అధికారాలు ఇవ్వాలని, ఆ దిశగా అన్ని రాష్ట్రాల్లో ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని పంచాయతీరాజ్ చాంబర్ జాతీయ అధ్యక్షుడు యలమంచలి బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా ఇవ్వాల్సిన నిధులు, అధికారాలు ఇవ్వకుండా పలు రాష్ట్ర ప్రభుత్వాలు తాత్సారం చేస్తున్నాయని అన్నారు. ఈ విషయంలో రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం, పంచాయితీరాజ్ సంస్థల మనుగడ కోసం, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు ఏకమై రాజకీయాలకు అతీతంగా ప్రజాన్యాయబద్ధంగా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. గౌరవ అధ్యక్షుడు పుసులూరి నరేందర్ మాట్లాడుతూ ఖమ్మంలో రెండ్రోజులపాటు జాతీయ సన్నాహాక సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో చింతల సత్యనారాయణరెడ్డి, బాదేపల్లి సిద్దార్థ, బిర్రు ప్రతాపరెడ్డి, అశోక్‌రావు, బెల్లం శ్రీనివాసరావు, ముత్యాలరావు, సుబ్బరామయ్య పాల్గొన్నారు.

సాయిస్ఫూర్తిలో వన్ డే గెస్ట్ లెక్చరర్ తరగతులు

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ ఎం.సుమలత

సత్తుపల్లిటౌన్, నవంబర్ 8: స్థానిక సాయి స్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ మూడవ, నాలుగవ సంవత్సరం విద్యార్థులకు రీసెంట్ ట్రెండ్స్ ఇన్ వీఎల్ఎస్ఐపై వన్ డే గెస్ట్ లెక్చరర్ తరగతులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భీమవరంలోని శ్రీవిష్ణు ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.సుమలత ప్రారంభించారు. వీఎల్ఎస్ఐ, ఏఐ, మెషిన్ లెర్నింగ్ తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి, విపాసన ఎడ్యుకేషన్ ట్రస్టీ బండి అన్విదలు తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ పాముల శేఖర్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

CHANGE OF NAME

★I, SHAIK SHAMOON, S/o. SHAIK KHALID AKTHAR(OLD NAME) R/o. H.No.1-3-178/1, No.2 Basthi, Yellandu Town and Mandal, Bhadradri Kothagudem TS. Changed My father Name as SHAIK SHAMOON, S/o. SHAIK KHALID AKTHER, (NEW NAME) FOR ALL PURPOSE.
KMM

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

కలెక్టర్ నిరంతర పర్యవేక్షణ చేయాలి
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న భట్టి, పాల్గొన్న ఖమ్మం కలెక్టర్

ఖమ్మం, నవంబర్ 9: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధనశాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై శనివారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ కలెక్టర్లు ఎన్యూమరేటర్లతో నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ ప్రక్రియకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలన్నారు. ఇంటింటి సమగ్ర సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సర్వే వల్ల అర్హులకు ప్రభుత్వ ఫలాలు అందజేయవచ్చని అన్నారు. అనంతరం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ జిల్లా అధికారులతో కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూసందేహాలకు తావులేకుండా ప్రజల నుంచి కచ్చితమైన సమాచారం సేకరించాలని సూచించారు. సమావేశంలో సీపీవో శ్రీనివాస్, జడ్పీ డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి, అదనపు డీఆర్డీవో నూరొద్దీన్, ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆలస్యమైనా హామీలు అమలు చేస్తాం
రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి
కూసుమంచిలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ప్రతి ధాన్యపు గింజను కొంటాం

కూసుమంచి : కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి పొంగులేటి

కూసుమంచి, నవంబర్ 9: రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజనూ కొంటామని, సన్నరకం ధాన్యం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కరుణశ్రీ అధ్యక్షతన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. 61 కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన అనంతరం మంత్రి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఆడబిడ్డలకు ఇచ్చిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ హామీలో తులం బంగారాన్ని కాస్త ఆలస్యమైనా ఇస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు చక్కబడిన తర్వాత ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో చేపట్టిన కుల గణనకు ప్రజలు సహకరించాలని, సర్వే నివేదిక ఆధారంగా కులాల ఆర్థిక స్థితిగతులను బట్టి భవిష్యత్‌లో వారికి కావల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. అనంతరం రెండు నెలల క్రితం వరదల్లో చిక్కుకొని మృతిచెందిన నాయకన్‌గూడెంకు చెందిన యాకూబ్, సైదాబీ కుమారులు యూసఫ్, షరీఫ్‌లకు వ్యవసాయ శాఖ కార్యాలయం పక్కన ఇంటి స్థల పత్రాలను మంత్రి అందజేశారు. అనంతరం విధుల్లో నుంచి తొలగించిన తమను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరుతూ ఏడుగురు హిందీ పండిట్‌లు మంత్రికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్డీవో నర్సింహారావు, ఏసీపీ తిరుపతిరెడ్డి, పార్టీ నాయకుడు తుంబూరు దయాకర్‌రెడ్డి, సీఐ సంజీవ్, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎస్సైలు నాగరాజు, సంతోశ్, నాయకులు రవికుమార్, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి విస్తరణ అధికారుల వినతి

ఖమ్మం రూరల్, నవంబర్ 9: కొద్ది రోజులుగా వ్యవసాయశాఖ విస్తరణ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎదుట ఏఈవోలు మొర పెట్టుకున్నారు. శుక్రవారం రాత్రి ఖమ్మం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని ఆయా క్లస్టర్లకు చెందిన ఏఈవోలు మంత్రి పొంగులేటిని కలిసి సమస్యలను విన్నవించారు.

నీలాద్రీశ్వరుడి ఆలయంలో మంత్రి పూజలు

పెనుబల్లి, నవంబర్ 9: మండలంలోని నీలాద్రీశ్వరుడి ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ చైర్మన్ చీకటి చిన్నవరసింహారావు, ఈవో పీ.వెంకటరమణ ఆలయ మర్యాదలతో మంత్రికి స్వాగతం పలికారు.

గ్రామాల్లో కొనసాగుతున్న సమగ్ర సర్వే

ముదిగొండ : సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో నర్సింహారావు

వైరా టౌన్ : సర్వే నిర్వహిస్తున్న అధికారులు

ముదిగొండ, నవంబర్ 9: మండల కేంద్రంలోని రాఘవాపురంలో జరుగుతున్న సమగ్ర సర్వేను శనివారం ఆర్డీవో నర్సింహారావు పరిశీలించారు. గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరేటర్లు అన్ని వివరాలు నమోదు చేయాలని ప్రతీది కోడ్ రూపంలో రాయాలన్నారు. తహసీల్దార్ సనీత ఎజ్జెబిత్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని ఆధారాలు దగ్గర పెట్టుకోవాలి

కూసుమంచి, నవంబర్ 9: ఇంటింటి సర్వేకు వచ్చిన అధికారులకు అన్ని ధ్రువపత్రాలు దగ్గర పెట్టుకోవాలని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి కోరారు. కూసుమంచిలో శనివారం సర్వేను పరిశీలించారు. మండలంలో 14 మంది సూపర్‌వైజర్లు, 163 మంది ఎన్యూమరేటర్లు 20,836 ఇండ్లలో సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. రామచందర్ రావు, రాళ్లబండి నీరజ, బుర్రా పద్మ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటింటి సర్వే

కారేపల్లి, నవంబర్ 9: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గ్రామాల్లో ముమ్మరంగా కొనసాగుతోంది. మండల వ్యాప్తంగా 150 మంది సిబ్బంది సర్వేలో పాల్గొన్నారు.

ఎన్యుమరేటర్లకు శిక్షణ

వేంసూరు : సర్వే నిర్వహిస్తున్న అధికారులు

ఎర్రుపాలెం, నవంబర్ 9: ఇంటింటి కుటుంబ సర్వేపై మండల పరిధిలోని మీనవోలు రైతువేదికలో ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు అధికారులు శిక్షణ ఇచ్చారు. ఎటువంటి అవకతవకలు లేకుండా సమర్థవంతంగా సర్వే చేపట్టాలని సూచించారు.

వైరాలో ప్రారంభమైన సర్వే

వైరాటౌన్, నవంబర్ 9: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సర్వే శనివారం పట్టణంలో ప్రారంభమైంది. ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. సర్వే జరుగుతున్న తీరును మండల రెవెన్యూ అధికారి కేవీ.శ్రీనివాసరావు, ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఏఎస్‌వో మీరాబి తదితరులు పరిశీలించారు.

గ్రామాల్లో సమగ్ర ఇంటింటి సర్వే

వేంసూరు, నవంబర్ 9: కుటుంబ సమగ్ర సర్వే మండలంలో 26 గ్రామ పంచాయతీల్లో 102 మంది ఎన్యూమరేటర్లు నిర్వహించారు. ఈ సర్వేను తహసీల్దార్ ఎం.ఎ.రాజు, ఎంపీవో రంజిత్‌కుమార్ పరిశీలించి ఎన్యూమరేటర్లకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

మహాదేవపురంలో సమగ్ర సర్వే

మధిర రూరల్, నవంబర్ 9: మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఇంటింటికి వెళ్లి వివరాలు స్వీకరించారు. కార్యక్రమంలో రంజిత్‌కుమార్, ఆదూరి శ్రీనివాస్, ఉష, బాడిస వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పర్యవేక్షించిన అధికారులు

బోనకల్లు, నవంబర్ 9: మండలంలోని 22 గ్రామాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించారు. ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేను అధికారులు తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి పరిశీలించారు.

జమలాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు

స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఎర్రుపాలెం, నవంబర్ 9: జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే అర్చకులు స్వామివారికి పంచామృతాలతో సర్వాంగాభిషేకం నిర్వహించారు. తెల్లవారుజామున మంగళవాయిద్యాల నడుమ ఆలయ తలుపులు తెరిచి పూజలు నిర్వహించారు. మహిళలు పాలపొంగళ్లు తయారు చేసి స్వామివారికి నివేదించారు. కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, ఆలయ పర్యవేక్షకులు బీ.శ్రీనివాస్, ముఖ్య అర్చకులు విజయదేవశర్మ, సుదర్శన శాస్త్రీ, సీనియర్ అసిస్టెంట్ కే.విజయకుమారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీ ప్రవేశాలకు 15 తుది గడువు

సత్తుపల్లి, నవంబర్ 8: డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ ప్రవేశాలకు ఈ నెల 15వ తేదీ తుది గడువు అని జేవీఆర్ డిగ్రీ కళాశాల అధ్యాయన కేంద్ర సమన్వయ కర్త సీ.పూర్ణచంద్రరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించిన వారు డిగ్రీలో చేరేందుకు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9491881910, 7382929742 సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మం రూరల్, నవంబర్ 9: మండలంలోని గుర్రాలపాడు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏదులాపురం విద్యుత్‌శాఖ ఏఈ సురేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుర్రాలపాడు ఫీడర్ పరిధిలో ఇండస్ట్రీయల్ ఏరియా, చిన్నవెంకటగిరి చౌరస్తా, ఇందిరమ్మకాలనీలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

కొణిజర్ల, నవంబర్ 9: మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన సంపంగి వెంకటేష్‌కు మంజూరైన రూ.25 వేలు విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును శనివారం డీసీసీ ఉమెన్స్ సెక్రెటరీ ధర్మసోతు సౌందర్య లబ్ధిదారుడికి అందజేశారు.

తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలి

మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

సత్తుపల్లి, నవంబర్ 8: గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి బోనస్, మద్దతు ధర అందించాలని సీపీఎం జిల్లా కమిటీ నాయకులు మోరంపూడి పాండురంగారావు, రావుల రాజబాబు, కొర్రిపోగు సర్వేశ్వరరావు, జాజిరి శ్రీనివాసులు అన్నారు. శనివారం పట్టణంలోని అయ్యగారిపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో రమేష్, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, భూలక్ష్మి, నాగమణి, లక్ష్మి, రైతులు ఉన్నారు.

నగరంలో పువ్వాడ పర్యటన

ఖమ్మం, నవంబర్ 9: రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శనివారం ఖమ్మం నగరంలో పర్యటించారు. బైపాస్‌రోడ్‌లో గల ఒక ఫంక్షన్‌హాల్‌లో జరిగిన రంజిత్, శ్రీలక్ష్మి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పువ్వాడతోపాటు డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, లింగరాజు పాల్గొన్నారు.

చిట్టా మంగమ్మకు నివాళి

మంగమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి అజయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు

బోనకల్లు, నవంబర్ 9: మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో చిట్టా మంగమ్మ ఇటీవల మృతిచెందారు. శనివారం ఆమె చిత్రపటానికి మాజీ మంతి పువ్వాడ అజయ్‌కుమార్ పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట చిట్టా కోటిరెడ్డి, చిట్టా సైదిరెడ్డి, లక్ష్మారెడ్డి, బాబురెడ్డి, వెంకటరెడ్డి, రామిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, మచ్చా విజయబాబు, దొప్ప కృష్ణ, బంధం నాగేశ్వరరావు, చాంద్‌పాషా, మండల నీతారాం, ధారగాని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చెత్తబండి క్రమం తప్పకుండా వస్తుందా?

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
ఖమ్మం నగరంలో పారిశుధ్య పనుల తనిఖీ

పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం, నవంబర్ 9 : ఇంటికి చెత్తబండి సక్రమంగా వస్తుందా.. చెత్త సేకరణ సజావుగా జరుగుతుందా.. ఇంటి నుంచి తడి, పొడి చెత్త విడివిడిగా ఇస్తున్నారా అంటూ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జూబ్లీపుర, సారధినగర్ ప్రాంతంలో తిరిగి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. శనివారం ఉదయం ఆ ప్రాంతాల్లో చెత్త సేకరణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజువారి పనుల్లో నిమగ్నమైన మున్సిపల్ కార్మికులతో కలెక్టర్ ముచ్చటించారు. పారిశుధ్య సిబ్బంది పూర్తిస్థాయిలో విధులకు హాజరవుతున్నారా, ఎంతమంది గైర్హాజరయ్యారు వంటి వివరాలను ఆరా తీశారు. మురికికాల్వలు శుభ్రం చేస్తున్నారా, అవసరమైన జాగ్రత్తలు పాటిస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగర కార్పొరేషన్‌లో కేటాయించిన పారిశుధ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాలని, హాజరును పక్కగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్లేస్‌మెంట్స్‌లో ఎస్‌బీఐటీ విద్యార్థుల ఎంపిక

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 9 : నగరంలోని ఎస్‌బీఐటీ అటానమస్ కళాశాలకు చెందిన విద్యార్థులు అకాడమర్, టీచ్‌నూక్ సంస్థ నిర్వహించిన ప్లేస్‌మెంట్స్‌లో ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. 46 మంది ఎంపికైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ జీ ధాత్రి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ పాల్గొన్నారు.

కృత్రిమ మేధస్సుపై శిక్షణ..

నగరంలోని న్యూఇరా పాఠశాలలో శనివారం కృత్రిమ మేధస్సుపై ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ నిపుణుడు శివసాయకుమార్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. వృత్తిపరమైన ప్రపంచంలో ఏఐ మానవ జీవితాలను చాలా సులభతరం చేసిందన్నారు. కార్యక్రమంలో చైర్మన్ ఐవీ రమణరావు, డైరెక్టర్ డాక్టర్ పి.భూమేశ్వరరావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్

పెనుబల్లి, నవంబర్ 9: కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గిఫ్ట్ ప్యాకెట్లు అందజేత

విద్యార్థులకు గిఫ్ట్ ప్యాకెట్లు అందిస్తున్న దృశ్యం

వైరారూరల్, నవంబర్ 9: మండలంలోని పాలడుగు గ్రామంలోని జీఎస్ఎస్ డే కేర్ సెంటర్‌లో చదువుకుంటున్న సమారు వందిమంది విద్యార్థులకు శనివారం గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గిఫ్ట్ ప్యాకెట్లను రాయల కిరణ్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సెంటర్ ఇన్‌ఛార్జ్ మోదుగు వినోద్‌కుమార్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులైన వారి ఓటు నమోదు చేయాలి

ఓటరు నమోదును పరిశీలిస్తున్న తహసీల్దార్

ముదిగొండ, నవంబర్ 9: గ్రామల్లో అర్హులైన వారందరి ఓట్లు నమోదు చేయాలని తహసీల్దార్ సనీత ఎజ్జెబిత్ అన్నారు. మండల పరిధిలోని సువర్ణాపురం, గోకినేపల్లి, చిరుమర్రి గ్రామాల్లో జరుగుతున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని శనివారం ఆమె పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఓటర్ నమోదుతో పాటు అభ్యంతరాలను స్వీకరించాలని, వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో యూడీసీ నాగలక్ష్మి, ఆర్ఐ వహీద తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

మాట్లాడుతున్న దండు ఆదినారాయణ

వేంసూరు, నవంబర్ 9: మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఏఐటీయూసీ వేంసూరు మండల సర్వసభ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎస్.కే.రంజాన్‌బీ, సత్యవతి, రజమ్మ, సామ్రాజ్యం, వెంకటేశ్వరరావు, బుచ్చాలు, సాదు, సూరమ్మ, ఎస్.కే.సైదాబీ, ఎస్.కే.ఆదంబీ, రామలక్ష్మి, నారాయణరావు, ఎస్.కే.లాల్‌మొహ్మద్ పాల్గొన్నారు.